క్లుప్తంగా

మున్సిపల్ కార్మికులకు వేతనాల అందజేత

కోదాడ : ఐదు నెలలుగా వేతనాలు లేకుండా కోదాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం మున్సిపాలిటీ అధికారులు వేతనాలు అందజేశారు. 70 మంది కార్మికులకు 36 లక్షల 90 వేల రూపాయలను అందించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పండుగకు ముందే కార్మికులకు వేతనాలు అందించామని మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీడా సామగ్రి, ఫ్యాన్లు బహూకరణ


క్రీడా సామగ్రి, ఫ్యాన్లు అందజేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని కొక్కిరేణి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎండీ.యాకూబ్‌అలీ సౌజన్యంతో దాతలు కోదాటి సీతారామచందర్‌రావు, గజ్జి నరసింహారావు, ముత్తినేని శ్రీకాంత్‌లు రూ.15వేల విలువ గల చేతి మైకు, క్రీడా సామగ్రి, ఫ్యాన్లను గురువారం బహూకరించారు. హెచ్‌ఎం జి.పద్మావతి, సర్పంచ్ బుచ్చమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకన్న, ఉపసర్పంచ్ బ్రహ్మం, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి

నడిగూడెం : ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని రామాపురంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జ అనసూర్యమ్మ, గుజ్జ ఆంజనేయులు, బంక ఆదిలక్ష్మి, శివశంకర్, సైదులు, బుచ్చయ్య, మంగమ్మ, శ్రీను, గోవిందు, చిన కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


విద్యార్థులతో ఎంఈఓ, ఉపాధ్యాయులు

చిలుకూరు : మండలంలోని రామ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎంఈఓ సలీమ్ షరీఫ్, హెచ్‌ఎం కొండా వెంకయ్య, ఉపాధ్యాయుడు వీరబాబు, సీఆర్పీ కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారు దిద్దులు బహూకరణ

నడిగూడెం : నడిగూడెంలోని శ్రీషిర్డీ సాయి మందిరానికి ఆ గ్రామానికి చెందిన సాయి మందిరం కమిటీ మాజీ కార్యదర్శి లావూరి బాలాజీ నాయక్ దంపతులు రూ.60 వేల విలువ గల రెండు బంగారు దిద్దులను ఆలయ కమిటీకి గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి రాజశేఖరశర్మ, అధ్యక్ష, కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ పోలింగ్


ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మాక్ పోలింగ్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సర్పంచ్ నుంచి శాసనసభకు జరిగే ఎన్నికల మాదిరిగానే షెడ్యూల్ విడుదల, ఎన్నికల సిబ్బంది, నిర్వహణ, ప్రచారం, పోలింగ్, లెక్కింపు, గెలిచిన వారికి ధ్రువపత్రాల పంపిణీ, ప్రమాణస్వీకారం, పోలీస్ విధులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎం నారాయణరావు, ఎస్‌ఐ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపాలెంలో 2కే రన్

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చింతలపాలెం పోలీసుల ఆధ్వర్యంలో గురువారం 2కే రన్ నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తా నుంచి గుడి మల్కాపురం రోడ్డులో గల పత్తిమిల్లు వరకు ఎస్‌ఐ కృష్ణారెడ్డి, పోలీసులు స్థానిక యువకులతో కలిసి రన్‌లో పాల్గొన్నారు.

వివేకానందుడి జీవితం ఆదర్శం


హుజూర్‌నగర్‌లో స్వామి వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు



గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


కోదాడఅర్బన్ : వివేకానందుని విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : నేటి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని వివేకానంద విగ్రహ కమిటీ అధ్యక్షుడు పశ్య శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామలింగారెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని ఆయన విగ్రహానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొలిశెట్టి లక్ష్మీనరసింహారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భారత దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారులు సాముల శివారెడ్డి, గజ్జి ప్రభాకర్, కుక్కడపు రామ్మోహన్‌రావు, గెల్లి అప్పారావు, గుండా రమేష్, పొట్టుముత్తు దయానంద్, అంకతి అప్పయ్య, తన్నీరు మల్లికార్జున్ రావు, రామయ్య, వెంకయ్య, బాల్‌రెడ్డి ఎస్‌ఐ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వీడీఎస్ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబళ్ల నరేష్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచారు. బీజేపీ నాయకులు గుండా గోపి, కొల్లూరు నాగేంద్ర చారి, దేవిశెట్టి మురళి, లింగం యల్లయ్య, సాయి కృష్ణ, గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

హుజూర్‌నగర్‌లో బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు కుందూరు కోటిరెడ్డి, నాయకులు గుండా గోపి, మంద వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, నరసింహ, నాగేశ్వరరావు, శంభిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

గరిడేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..

గరిడేపల్లి : గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సత్యనారాయణ రెడ్డి మాట్లాడారు. యువత స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం..

స్వామి వివేకానందుడి జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని ఎస్‌ఐ కొండల్ రెడ్డి అన్నారు. గురువారం గడ్డిపల్లిలో ఛత్రపతి శివాజీ సేవాసమితి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత, ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సువర్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్, సేవా సమితి అధ్యక్షుడు జగదీష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు టీవైఎల్‌ఎన్ స్వామి, చందా రాములు, వెంకట్‌రెడ్డి, వెంకన్న, పార్వతమ్మ, అరుందతి, సునీత, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

మునగాల బీజేపీ కార్యాలయంలో..

మునగాల : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దాసరి మధు, బెల్లంకొండ గోపి, వేముల వీరబాబు, కంటు వీరబాబు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

కోదాడఅర్బన్ : కోదాడలో స్వామి వివేకనంద జయంతిని వివిధ వర్గాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న వివేకానందుని విగ్రహానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు నకిరికంటి జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, సాతులూరి హనుమంతరావు, యాదా రమేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

కోదాడలోని బీజేపీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నూనె సులోచన, కనగాల వెంకట్రామయ్య, వంగవీటి శ్రీనివాసరావు, పిచ్చయ్య, శ్రీనివాస్, మహేశ్వరి, సతీష్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కేఆర్‌ఆర్ జూనియర్ కళాశాలలో..

కోదాడ పట్టణ పరిధిలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, విద్యార్థులు సంయుక్తంగా గురువారం జాతీయ యవజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జి.శ్రీనివాస్, పి.జ్యోత్స్న, దేవమణి, బషీరున్నీసా బేగం, లక్ష్మీనారాయణ, గురవయ్య పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

వివేకనంద సందేశాలు యువతకు మార్గదర్శకం

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో స్వామి వివేకనంద 160వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలను వివేకనంద యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, సంఘం అధ్యక్షుడు మామిడి కాశయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నందుల లక్ష్మీనరసింహాశాస్త్రి, లిక్కి అంజయ్య, సుధాకర్, గోపికృష్ణ, తుమ్మల లక్ష్మణ్, ఖాసీంబాబా, వెంకన్న ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

పాలకవీడు : యువత క్రీడల్లో రాణించాలని ఏఎస్‌ఐ శ్రీనివాస్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యల్లాపురం గ్రామ యువత మొదటి బహుమతి గెలుచుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలునాయక్, తీగల శేషురెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఉపేంద్రచారి, సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

నేరేడుచర్ల : నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శమని ఎస్‌ఐ నవీన్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణ ప్రధాన కూడలిలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానందస్వామి 160వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వివేనందుని జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు సు ంకరి క్రాంతికుమార్, సరికొప్పుల నాగేశ్వరరావు, పా ల్వాయి రమేష్, భాస్కర్, నాగిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, విజయ్‌కుమార్, వీరయ్య, రమేష్ పాల్గొన్నారు.


మునగాలలో నివాళులర్పిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణప్రసాద్, నాయకులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

మండలంలోని దాసారం ప్రాథమిక పాఠశాలలో గురువారం వివేకానంద జయంతిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు రూ.20 వేల విలువైన దుస్తులను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కర్రి సూర్యనారాయణరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామస్వామి, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎంపీపీ..

మఠంపల్లి : మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెట్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీడీఓ జానకిరాములు, సర్పంచ్‌లు లక్ష్మీనరసింహారాజు, జోజి, వెంకటరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

యువతకు క్రీడా పోటీలు

మఠంపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం యువతకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ఎస్‌ఐ ఇరుగు రవి ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీలు బాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి, ముక్కంటి విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్ : స్వామి వివేకానంద జయంతి (యువజన దినోత్సవం) సందర్భంగా గురువారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ (సీనియర్ బాలుర) పోటీలను సీఐ రామలింగారెడ్డి ప్రారంభించారు. మొదటి బహుమతి టీఎస్ డబ్ల్యూఆర్‌జేసీ బీసీ గురుకుల విద్యార్థులు, ద్వితీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. విజేతలకు ఎస్ వెంకట్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. పీడీ రేణుక, పీఈటీలు సునీల్, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మఠంపల్లిలో వివేకానందుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పార్వతి


కోదాడరూరల్ : తొగర్రాయిలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు


చిలుకూరు : రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..


నేరేడుచర్లలో వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ నవీన్‌కుమార్

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా శేఖర్‌రావు

నేరేడుచర్ల : సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా నేరేడుచర్లకు చెందిన పారేపల్లి శేఖర్‌రావు ఎన్నికయ్యారు. సూర్యాపేటలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం శేఖర్‌రావు విలేకరులతో మాట్లాడారు. సీపీఎం బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతానన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలో ఈ నెల 18 నుంచి చేపట్టబోయే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ పుష్పలత కోరారు. గురువారం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంపై ఆరోగ్య, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలో ఈనెల 18 నుంచి చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండా నాయక్ కోరారు. గురువారం మఠంపల్లిలో కంటి వెలుగు కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జానకిరాములు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ


వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చిలుకూరు : హైదరాబాద్‌లో ఈ నెల 13, 14వ తేదీలలో నిర్వహించబోయే రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. గురువారం మండలంలోని బేతవోలు, రామాపురం జిల్లా పరిషత్ పాఠశాలల్లో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు జనార్దన్‌రావు, జీహెచ్‌ఎం గుజ్జుల నరసింహారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు బచ్చయ్య, నక్కా శ్రీనివాస్, ఉపాధ్యాయులు తేజోరాం, మౌలానా, చందా శ్రీనివాస్‌రావు, రామ్ మోహన్‌రావు, అంకిరెడ్డి, ఉపేందర్, వెంకన్న, కృష్ణ, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నేరేడుచర్ల: పేకాట ఆడుతున్న ఐదుగురిని నేరేడుచర్ల పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి బలిగా వెంకటేశ్వర్లు, బత్తుల బాలసైదులు, రెడ్డిపల్లి యాదగిరి, మన్నెం రమేష్, ఉపేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3,400 నగదు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బాడీ బిల్డర్‌కు సన్మానం

కోదాడరూరల్ : హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఇటీవల జరిగిన జాతీయ బాడీ బిల్డర్ పోటీల్లో బాడీ బిల్డర్ షేక్.సైదా ప్రతిభ కనబరిచి 5వ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా గురువారం సైదాను పట్టణ సీఐ శివశంకర్ అభినందించి సన్మానించారు.

చరిత్రకారులను విస్మరించొద్దు : ఎమ్మెల్యే

కోదాడఅర్బన్ : తమ సాహిత్య సౌరభాల ద్వారా చరిత్రలో నిలిచిపోయిన వారిని విస్మరించొద్దని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌వీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన శారదా సాహితీ సమాఖ్య ఇరవై సంవత్సరాల వార్షిక వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శారదా సమాఖ్య ద్వారా కవి విశ్వనాథ సత్యనారాయణ పేరిట తీస్తున్న 'ఒక్కడు – విశ్వనాథ', 'తెలుగువారి అదృష్టం' అనే వెబ్ సిరీస్‌ల చిత్రీకరణను ఎమ్మెల్యే క్లాప్ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కవి విశ్వనాథ సత్యనారాయణ లాంటి దిగ్గజాల గురించి భవిష్యత్తు తరాలకు ఇలాంటి వెబ్‌సిరీస్‌ల ద్వారా తెలియపరచాలన్నారు. పట్టణానికి చెందిన కవి, విద్యావేత్త శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవి, విద్యావేత్త మంత్రిప్రగభ భరతరావు, తైవాన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోర వీరమాధవరావు, స్క్రీన్‌ప్లే, డైరెక్టర్, ప్రయోక్త డాక్టర్ కావూరి రాజేష్‌పటేల్, దర్శకుడు కార్తికేయ శక్తిధర్, ఎంపీపీ చింత కవితరెడ్డి, కొమరగిరి రంగారావు, అనంతారపు బ్రహ్మం, ముదుంబై లక్ష్మణాచార్యులు, జార్జి, శ్వేతా రాళ్లబండి, శారదా సాహితి సమాఖ్య అధ్యక్షుడు సుశర్మ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.


వెబ్‌సిరీస్ చిత్రీకరణను క్లాప్ కొట్టి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


కోదాడ : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను సన్మానిస్తున్న ముస్లిం నాయకులు

పాఠశాలల అభివృద్ధికి కోట్ల రూపాయలు

చిలుకూరు : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని రామాపురం ప్రాథమిక పాఠశాలలో మన ఊరు– మన బడి పథకం కింద మంజూరైన రూ.66 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పనులను సకాలంలో, నాణ్యవంతంగా పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, సర్పంచ్ మీసాల గంగా లింగయ్య, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్, ఎంఈఓ సలీమ్ షరీఫ్, ఎంపీఓ పాండుయాదవ్, ఏఈ ఎల్లేష్, వెంకన్న, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యం

కోదాడ : రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని సాలార్‌జంగ్ పేట ఈద్గాకు రూ.20 లక్షలు, తమ్మరబండపాలెంలో ఖబరిస్తాన్‌కు రూ.5 లక్షలను ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరు చేయడాన్ని హర్షిస్తూ గురువారం ముస్లిం నాయకులు, మత పెద్దలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మహ్మద్, అబ్దుల్ ఖాదర్, అల్తాఫ్ హుస్సేన్, నయీం, ఖజామొయినొద్దీన్, మధార్, షఫీ, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

గరిడేపల్లి: మండలంలోని గడ్డిపల్లిలో గురువారం స్థానిక టీఎస్ మోడల్ స్కూల్, లయోలా కాలేజీ విద్యార్థులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి మాట్లాడుతూ.. పర్యావరణానికి ముప్పు కల్గించే ప్లాస్టిక్ సంచులను వాడొద్దని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు మూగజీవాల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా 'ఓజో ఫౌండేషన్'


నగదు, బియ్యం అందజేస్తున్న ఓజో సభ్యులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని తిలక్‌నగర్ కాలనీకి చెందిన అమరబోయిన కామయ్య గత వారం మృతి చెందారు. కాగా గురువారం ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి రూ.5 వేలు, 50కేజీల బియ్యాన్ని ఆ ఫౌండేషన్ సభ్యులు మంజూర్, అహ్మద్, రసూల్ ద్వారా అందజేసి అండగా నిలిచారు. యోహాను, శ్రీను, రసూల్, సురేష్, సాయి విరాట్, కళ్యాణ్, సైదమ్మ, నాగమణి పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డకు చేయూత

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో పేద కుటుంబానికి చెందిన షేక్ జరీనా వివాహానికి ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పంపిన 50 కేజీల బియ్యాన్ని ఆ సంఘం సభ్యులు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ సభ్యులు రాజేష్, సతీష్, జానీ, ఇమ్రాన్, నజీర తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత

హుజూర్‌నగర్ : ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న సూచన మేరకు హుజూర్‌నగర్‌లోని అంబేద్కర్ కాలనీ యువతకు ఆ ఫౌండేషన్ సభ్యుడు ఆవులపాటి శ్రీను గురువారం స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు దూదిపాల సురేష్, రసూల్, మంజూర్, కళ్యాణ్, గోపీచంద్, ప్రసాద్, మోక్ష పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990– 91 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని గురువారం మేళ్లచెరువులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాల స్మృతులను నెమరవేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకరించడం అభినందనీయమని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండలంలోని అమరవరంలోని ప్రాథమిక పాఠశాలలో ఎన్‌ఆర్‌ఐ శ్రీరంగం సురేష్, శ్రీరంగం యాదగిరిలు సుమారు. రూ.లక్షతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్‌ను సర్పంచ్ గుజ్జుల సుజాతఅంజిరెడ్డితో కలిసి గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ముక్కా నర్సింహారావు, దాతల కుటుంబసభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ పి.రమేష్, కాంప్లెక్స్ హెచ్‌ఎం కోటిరెడ్డి, ఉపాధ్యాయులు పురుషోత్తమరావు, సోమశేఖర్, సైదాబీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్, దాతలు

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. – సాక్షి నెట్‌వర్క్


హుజూర్‌నగర్ : ఎస్‌ఆర్‌ఎం బ్రైట్ బీస్ స్కూల్‌లో నృత్యాలు చేస్తున్న చిన్నారులు


నడిగూడెం : శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు


నేరేడుచర్ల : అంజలీ స్కూల్‌లో..

మఠంపల్లిలో ఉపాధ్యాయులకు సన్మానం


మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన ప్రిన్సిపాల్, తోటి ఉపాధ్యాయులు

మఠంపల్లి : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మఠంపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు సంయుక్త జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని గురుకులంలో సంయుక్తతో పాటు మండలంలోని పలువురు మహిళా ఉపాధ్యాయురాళ్లను ప్రిన్సిపాల్ తోటి ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, కృష్ణయ్య, చంద్రావతి, వెంకటేశ్వర్లు, మట్టయ్య, రాధా, కళావతి, నీలిమా, జయ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.